GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 25 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# భూ సమస్యల పరిష్కారం దిశగా.

- రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వడపోత
- సాదాబైనామాలపైనే అందరి ఆసక్తి
- ఉమ్మడి జిల్లాలో భారీగా దరఖాస్తులు
- ఆగస్టు 15 నాటికి అన్నింటికీ పరిష్కారం
- పరిష్కరించకపోతే కారణాలు తెలియజేయనున్న అధికారులు

2లో

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** భూముల చిక్కులు పరిష్కరించే దిశగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టంపై ప్రజలు కొండంత ఆశలు పెట్టుకున్నారు. ఈ నెల 3 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన భూభారతి సదస్సుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 71,823 దరఖాస్తులు వచ్చాయి. ప్రతీ రెవెన్యూ గ్రామంలో వేర్వేరు సమస్యలపై దరఖాస్తులు రాగా, రెవెన్యూ సిబ్బంది వాటిని కేటగిరీల వారీగా విభజించి ఫైలింగ్ చేశారు. నకిరేకల్, గరిడేపల్లి మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని గ్రామాల్లో ముందస్తుగానే రెవెన్యూ సదస్సులు నిర్వహించగా, మిగిలిన అన్ని గ్రామాల్లో తాజాగా సదస్సులు నిర్వహించి సమస్యలన్నింటిపై దరఖాస్తులు తీసుకున్నారు. ఈ దరఖాస్తులన్నింటినీ ఆగస్టు 15లోగా పరిష్కరించి దేశంలో అత్యుత్తమ రెవెన్యూ వ్యవస్థగా నిలపాలన్నది ప్రభుత్వ లక్ష్యం. భూభారతితో సాదాబైనామాల రిజిస్ట్రేషన్లకు అనుమతిస్తారనే ఆశాభావం రైతుల్లో ఉంది. ఉమ్మడి జిల్లాలో దశాబ్దాల కాలంగా పెద్ద సంఖ్యలో సాదాబైనామా క్రయ, విక్రయాలు కొనసాగాయి. రైతులు, భూయజమానులు వీటి రిజిస్ట్రేషన్ల కోసం భూభారతిపై ఆశలు పెంచుకున్నా రు. గత ప్రభుత్వ హయాంలో 2014కు ముందు ఉన్న సాదాబైనామాలన్నింటికీ మోక్షం కల్పించాలని నిర్ణయించి 2020 అక్టోబరు 12 నుంచి నవంబరు 10వరకు అందుకు గడువు ఇచ్చారు. ఈ నిర్ణీత వ్యవధిలో మీ-సేవా కేంద్రా ల్లో దరఖాస్తు చేసుకోవాలని నాటి ప్రభుత్వం సూచించిం ది. దీంతో ఉమ్మడి జిల్లాలో ఆ

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం...!

## కిసాన్ సేల్ మండలాధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి...!

## ఘనంగా నవాబుపేటలో రైతు భరోసా సంబరాలు...!

2లో



# 1,130 సెల్‌ఫోన్లు రికవరీ

## బాధితులకు అప్పగించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఇటీవల మొబైల్ ఫోన్లు చోరీకి గురికావడం, మిస్సింగ్ కావడం ఎక్కువగా జరుగుతుందని, సెల్‌ఫోన్ యజమానులు జాగ్రత్తగా ఉండాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. రాచకొండ పరిధిలో చోరీ, మిస్సింగ్‌కు గురైన 1,130 ఫోన్లను రికవరీ చేసి, ఆయా ఫోన్‌ల యజమానులకు అప్పగించారు. ఈ సందర్భంగా మంగళవారం

2లో

# జాతీయ కుటుంబ ప్రయోజనం పథకంతో చేయూత.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** జాతీయ కుటుంబ ప్రయోజనం పథకంతో, బాధిత కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాటాడుతూ, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు గల మహిళలకు ఈ పథకం వర్తిస్తుందని, 12 ఏప్రిల్ 2017 తరువాత భర్త చనిపోయి ఉండి, సంవత్సరం ఆదాయం 60వేలు దాటకుండా ఉండి ఉంటే ఈ పథకం మహిళలకు వర్తిస్తుందని అన్నారు. అలాంటి వారు మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జతచేసి దరఖాస్తు చెయ్యాలని తెలిపారు. ఆన్లైన్ లో కాకుండా నేరుగా కార్యాలయంలోనే దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

# పెట్టుబడి సాయంతో రైతుల్లో ఆనందం...!

**గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పంటల సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం నగదు విడుదల చేయడం పట్ల రైతుల్లో ఆనందం నెలకొందని గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికతో మాట్లాడుతూ రైతులకు వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు విడుదల చేయడం హర్షనీయమని చెప్పారు.తెలంగాణ వ్యాప్తంగా 9 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటివరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఎకరాకు రూ.12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమ లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజా పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గుండాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా మంగళవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా పండుగ సంబరాలు నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం అంటే కాంగ్రెస్%ా% కాంగ్రెస్ అంటే వ్యవసాయమని తెలిపారు.రైతులకు మద్దతు ధర ఇచ్చింది కాంగ్రెస్,రైతులకు నిధులు ఇవ్వాలని చెప్పింది కాంగ్రెస్ అని అన్నారు..రైతు భరోసాతో పాటు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడమే కాకుండా వర్షాలతో తడిసిన ధాన్యంతో సంబంధం లేకుండా ప్రతి గింజను కూడా కొనే లక్ష్యంతోని రైతులకు అండగా ఉంటూ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.నేటికి 100 శాతం వ్యవసాయ భూములకు రైతు భరోసా నిధుల విడుదల పూర్తి అవుతుందన్నారు.గతంలో ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మా ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి, ఉపాధ్యక్షులు శివప్రసాద్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ నాయకులు ఆనందం మల్కయ్య, మల్లేశం, సంగమేష్, మల్లేశం,

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే సబితారెడ్డి**

కందుకూరు, జూన్ 24: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే సబితారెడ్డి తెలిపారు. మంగళవారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి, పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి జిల్లెలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితారెడ్డిని కలిసి కొత్తగూడ గ్రామం, మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలపైన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ.. కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటువుతున్న కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం బాచుపల్లి గ్రామానికి చెందిన జంగయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.33 వేల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దువ్వాసి నర్సింహా, తాజా మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్, తాజా మాజీ ఎక్స్ ఎంపీటీసీ సురేష్, బాచుపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షుడు రాజు, ప్రతాపరెడ్డి, రాములు, లక్ష్మయ్య, ఆగమయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# 1,130 సెల్‌ఫోన్లు రికవరీ

నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ.. సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ(సీఈఐఆర్) ద్వారా పోయిన ఫోన్లను గుర్తించి, వాటిని రికవరీ చేసినట్లు తెలిపారు. ఎల్బీనగర్, మల్కాజిగిరి, భువనగిరి సీసీఎస్ పోలీసులు ఐటీ సెల్ సహకారంతో ఈ ఫోన్లను రికవరీ చేసినట్లు సీపీ తెలిపారు. రెండు నెలల వ్యవధిలో రూ.3.5 కోట్ల విలువైన 1130 మొబైల్ ఫోన్లను ప్రత్యేక బృందాలు రికవరీ చేశాయన్నారు. ఆయా సెల్‌ఫోన్ల యజమానులకు సీపీ ఫోన్లను అప్పగించి.. రాచకొండ పోలీసుల పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా పోయిన ఫోన్లు తమ చేతికి అందడంతో సెల్‌ఫోన్ యజమానులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డీసీపీ వి.అరవింద్‌బాబు, ఏసీపీ కరుణసాగర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం దిశగా

సమయంలో పెద్దసంఖ్య లో సాదాబైనామా దరఖాస్తులు వచ్చాయి. అయితే ధర ణి పోర్టల్ అమలులోకి వచ్చాక సాదాబైనామాల ప్రస్తావన లేకపోవడంతో ఆ దరఖాస్తులన్నీ మూలనపడ్డాయి. తాజాగా, ?భూభారతిలో సెక్షన్-6 ప్రకారం 2020లో మీ- సేవా కేంద్రాల ద్వారా ఇచ్చిన దరఖాస్తులనే పరిగణనలో కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తరువాత జరిగే లావాదేవీలపై ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకొని 2023 వరకున్న సాదాబైనామాలకు అనుమతించాలని రైతులు కోరుతున్నారు.ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సుల్లో మాత్రం సాదాబైనామాలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో ఇప్పటివర కు పెండింగ్ ఉన్న భూయజమానులంతా దరఖాస్తు చేసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో సాదాబైనామాల దరఖాస్తులు నల్లగొండ జిల్లాలో 6,793 రాగా, యాదాద్రి జిల్లాలో 3,458, సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా 15,678 వచ్చాయి. వచ్చిన దరఖాస్తుల్లో సాదాబైనామాలవే సింహభాగం ఉన్నాయి. అయితే సాదాబైనామాలపై హైకోర్టులోనూ కేసు పెండింగ్‌లో ఉండడంతో ఆ తీర్పు వచ్చేంతవరకు వేచి ఉండి దానికి అనుగుణంగా రిజిస్ట్రేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.భూభారతి సదస్సుల్లో ఉమ్మడి జిల్లాలో రెవెన్యూ సమస్యలపై భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఉమ్మడి నల్లగొం డ జిల్లాలో మొత్తం 1,136 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో 71,823 దరఖాస్తులు రాగా, వీటిలో అత్యధికంగా సూర్యాపేట జిల్లాలో 44,741 దరఖాస్తులు వచ్చాయి. అందులో అత్యధికంగా సాదాబైనామాలకు సంబంధించినవి ఉండగా, ఆ తర్వాత మిస్సింగ్ సర్వే నెంబర్లు, పౌతి, అసైన్డ్‌భూముల సమస్యలు(పీవోటీలు), పెండింగ్ మ్యుటేషన్లు, క్లరికల్ మిస్టేక్స్, భాగా పంపిణీలు, సర్వేనెంబర్ల ఎర్రర్స్, నాలా సమస్యలు, ఖాతాలు కలిసిపోయినవి, కోర్టు కేసులు, తదితర విభాగాలకు సంబంధించి ఉన్నాయి.

# భూసార పరీక్ష- రైతు భవిష్యత్తుకు రక్ష

**భూమి ఆరోగ్యంగా వుంటేనే రైతు ఆనందంగా వుంటాడు-భూసార పరీక్షలతోనే రైతు భవిష్యత్‌కు భద్రత**



**అనంతపూర్,జూన్ 24( క్రైమ్ మిర్రర్):** రైతు జీవితం భూమిపై ఆధారపడిన జీవితం. భూమిలో జీవం ఉంటేనే పంటకు ప్రాణం ఉంటుంది. పంట బాగుంటేనే రైతు బాగుంటాడు దేశానికి అన్నం దొరుకుతుంది. కానీ దురదృష్టకరం ఏమిటంటే, రైతుకు మట్టిలో శక్తి మిగిలి ఉందో లేదో తనకు తెలియక వ్యవసాయాన్ని కష్టంగా కొనసాగిస్తున్నాడు. పలువురు రైతులు అధిక దిగుబడి కోసం అధికంగా రసాయన ఎరువులు వాడుతున్నారు. పంటలు కోతకాకముందే భూమి అస్థిత్వాన్ని కోల్పోతోంది. శతాబ్దాలనాటి శక్తివంతమైన నేలలు నేడు చౌడు భూములుగా మారిపోతున్నాయి. ఇది కేవలం పంటల దిగుబడిపై ప్రభావం చూపడం కాదు, భవిష్యత్తు తరాలకు భూమిని ఉపయోగించలేనంతగా మారుతున్నాయి. మానవ ఆరోగ్యానికి ప్రమాదాన్ని తెచ్చిపెడుతోంది. ఇలాంటి స్థితిలో శాస్త్రీయంగా తీసుకోవాల్సిన తొలి మెట్టు -భూసార పరీక్ష. భూమికి పరీక్ష అవసరం మనిషి అనారోగ్యంగా ఉన్నప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకుంటారు. అలానే భూమికి ఆరోగ్య సంబంధ సమస్యలు ఉన్నప్పటికీ రైతులు దానిని గుర్తించలేక సాగు కొనసాగిస్తున్నారు. భూమిలో ఏ పోషకాలు తక్కువ? ఏవి ఎక్కువ? నేల పీహెచ్ స్థాయి ఎంత? చౌడు శాతం ఎంత? వంటి విషయాలు తెలుసుకోవాలంటే భూసార పరీక్షే మార్గం. దీని ద్వారా భూమి ఆరోగ్య స్థితి తెలుసుకోవడానే కాక మట్టిలోని , నత్రజని ఫాస్పరస్, పొటాష్, వంటి ప్రధాన పోషకాలు ఇతర సూక్ష్మ పోషకాలు, సున్నం శాతం, మట్టిలో జీవకణాల స్థితి వంటి అంశాలు ఈ పరీక్షలో తేలుతాయి. దీని ఆధారంగా సరైన ఎరువులు, సరైన మోతాదులు రైతుకు సూచించబడతాయి.

**భవిష్యత్ కోసం భూమి సంరక్షించబడుతుంది**

మట్టి నమూనా సేకరణలో పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు:

పొలంలో ఎరువులు వేసిన తర్వాత నెల రోజుల వరకు మట్టి సేకరించవద్దు. పంటకు నీరు పెట్టిన తర్వాత, నీడపడే ప్రదేశాలు, ఎరువుల కుప్పలున్న చోట, గట్లు, చెట్ల వద్ద మట్టి నమూ నాలు తీయరావద్దు. ఖరీఫ్ సీజన్ లో పంట సాగు చేయక ముందు భూసార పరీక్షలకు మట్టి నమూనాలు సేకరిం చాలి. పొలంలో వీ ఆకారంలో 15-20 సెంటీ మీటర్ల లోతున పారతో గుంత తీసి అందులో పై పొర నుంచి కింద వరకు ఒక పక్కగా మట్టిని సేకరించాలి. పొలంలో మొత్తంగా 8-10 చోట్ల సేకరిం చిన మట్టిని ఒక చోట చేర్చి బాగా కలిపి నాలుగు భాగాలు చేయాలి. అందులో ఎదుటి భాగాలను మాత్రమే తీసుకోవాలి. ఈ విధంగా మట్టి అరకిలో వచ్చే వరకు చేస్తూ ఉండాలి. ఇలా సేకరించిన మట్టిలో రాళ్లు, గడ్డివేర్లను వేరు చేసి నీడలో అరబెట్టాలి. మట్టి బాగా ఆరిన తర్వాత ప్లాస్టిక్ బ్యాగ్‌లో గానీ పాలిథిన్ కవర్‌లో గానీ నింపి రైతు వివరాలు రాసి భూసార పరీక్ష కేంద్రాలకు పంపాలి. మట్టి సేకరణకు స్థానిక భూసార కేంద్రం సిబ్బంది సాయం తీసుకుంటే వారు రైతు పొలం వద్ద మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రాలకు పంపుతారు



## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన గౌతమ్ నగర్ డివిజన్ ప్రజలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జాగిరి లక్ష్మీనరసింహనగర్ న్యూ వెంకటేశ్వర నగర్ హిల్ టాప్ కాలనీ వాసులు మంగళవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గౌతమ్ నగర్ డివిజన్లోని జయ గిరి లక్ష్మి నరసింహ నగర్ మరియు న్యూ వెంకటేశ్వర్ నగర్, హిల్ టాప్ బస్తి వాసులకు దేవాదాయశాఖ భూములకు సంబంధించిన విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న వారికి బస్తివాసుల ఇళ్లకు తాళాలు వేసి నోటీసులు అందజేయగా అప్పుడు ఎమ్మెల్యే పరిశీలించి తన సొంత ఖర్చులతో లాయర్ల ద్వారా పర్మి నెంట్ స్టే ఆర్డర్ తెప్పించి శాశ్వత పరిష్కారం అందజేసి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, నాయకులు జేఏసీ వెంకన్న బైరు అనిల్ సిద్ధిరాములు,కృష్ణ గౌడ్, కాటంరాజు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## రామడుగులో రైతు భరోసా సంబరాలు

**రామడుగు, జూన్ 24( క్రైమ్ మిర్రర్):** రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవాజి హరీష్ ఆధ్వరంలో రామడుగు మండల కేంద్రంలో మంగళవారం రోజు రైతు భరోసా సంబరాలు,అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) మంజూరు చేయించినందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి వ్యవసాయ శాఖ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహి ంచారు. అనంతరం రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ (మాజీ ఎంపీపీ) మాట్లాడుతూ ఈసారి రైతుభరోసా పథకాన్ని రేవంత్ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎలాంటి పరిమితులు, షరతులు విధించకుండా వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న మొత్తం విస్తీర్ణానికి పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించింది,ఈ మేరకు కోటిన్నర ఎకరాలకు.. ఎకరానికి రూ.6 వేల చొప్పున చెల్లించడానికి రూ.9 వేల కోట్ల నిధులు సర్దుబాటు చేసింది. ఈ నెల 16న సీఎం రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సభ్యులంతా కలిసి జయశంకర్ వర్సిటీలో వానాకాలం రైతుభరోసాకు శ్రీకారం చుట్టారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని సీఎం ప్రకటించారు. ఆర్థికశాఖ నిధుల సర్దుబాటు చేసింది. ఇప్పటివరకు 67 లక్షల మంది రైతులకు రూ.8,285 కోట్ల నిధులు ఖాతాల్లో జమ చేశారు. సోమవారం నాటికి 15 ఎకరాల వరకు రైతుభరోసా చెల్లింపులు పూర్తయినట్లు. మాజీ మండల్ కాంగ్రెస్ శీను,లక్ష్మణ్ ,అనిల్, బాపరాజు ఆసిఫ్, స్వామి, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సమయాల్లో మార్పు, బస్సు సర్వీసులు సరిపోకపోవడంతో గుండాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు

**జనగాం డిపో బస్సు వేళలలో మార్పు**

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు తెలంగాణ మోడల్ పాఠశాలలో చదివేందుకు మరిపడిగ,గంగాపురం నుండి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. కానీ వారికి బస్సు మధ్యాహ్నం గంటల 3:15 ని"కు గుండాల నుండి బయలుదేరుతుంది.దీనివల్ల విద్యార్థులకు బస్సు సాయంత్రం పాఠశాల అయిపోయిన తర్వాత బస్సు లేకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి దయచేసి జనగాం డిపో మేనేజర్ ఆలోచించి బస్సు వేళలలో గుండాల పాఠశాల విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయం తీసుకొని విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా బస్సు వేళలు సమయాన్ని 4:30 కు మార్చగలరని గంగాపురం, మరిపడిగ విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు అని తెలిపారు.

## చింతపల్లి నూతన ఎస్ఐని కలిసిన వివిఆర్

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** మండలానికి నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు తీసుకున్న, రాంమూర్తిని వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ వ్యాపార వేత్త, సామజిక కార్యకర్త వరికుప్పల వెంకట్ రాములు మర్యాద పూర్వకంగా కలిశారు.. మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐని కలిసిన ఆయన, శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందించారు. కాసేపు మండల వాతావరణం, మండల పరిస్థితిపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రాములు మాట్లాడుతూ, ప్రజలకు రక్షణ కల్పించడమే కాకుండా, లాఅండ్ఆర్డర్ ను కంట్రోల్ చేస్తూ, కుటుంబానికి దూరంగా ఉంటూ, ప్రజాసేవే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులు, భార్డర్ లోపల ఉన్న సైనికులని ఈ సందర్భంగా కొనియాడారు. చట్ట సంరక్షణలో భాగంగా పోలీసుల కృషి వెళ్లకట్టలేనిన్నారు.



# ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా షఫీ భాయ్

## అభ్యున్నత భావాలు కలిగిన షఫీ కి యూనియన్ తరపున అభినందనలు : మిన్ను భాయ్



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్ లో ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలను గౌరవ అధ్యక్షుడు అడప రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కాటారం డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ శఫీక్ టివి5 రిపోర్టర్ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం శఫీక్ మాట్లాడుతూ.... కాటారం డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు సంబంధించిన అక్రిడేషన్లు, విద్య, ఇళ్ల స్థలాలకు సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని, తన ఎన్నికకు సహకరించిన తోటి మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహాదేవ్ పూర్ క్రైమ్ మిర్రర్ ప్రతినిధి తులసి నగేష్ మాట్లాడుతూ సమాజం కోసం నిరంతరం పనిచేసే ఒక జర్నలిస్టుకు ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం చాలా సంతోషకరమైన విషయం అని ఇలాంటి అభ్యున్నత భావాలున్న జర్నలిస్టులు నేటి సమాజానికి అనివార్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో తులసి నగేష్ (క్రైమ్ మిర్రర్), రంజిత్ వి6, బత్తుల మహేష్ హెచ్ఎంటీవీ, రాజబాబు సాక్షి టీవీ, సంపత్ రావు మహాన్యూస్, శ్రావణ్ ఎన్ టీవీ, దీన్ రాజ్ న్యూస్, సాకేత్ ఏబీఎన్, కోల మహేష్ ప్రైమ్ 9 న్యూస్ పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత - కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్

## గౌతమ్ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పై ప్రజలకు అవగాహన

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ అన్నారు. వర్షాకాలం ముందస్తు చర్యల్లో భాగంగా మల్కాజ్గిరి శానిటేషన్ సిబ్బంది తో మంగళవారం గౌతమ్ నగర్ లో మల్లికార్జున నగర్ నుండి ఈస్ట్ ఐఎన్ నగర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూడివిజన్ పరిధిలో ని ప్రజలు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని వర్ష కాలం లో వచ్చే వ్యాధులనుపట్ల అప్రమత్తంఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఇంటి ముందుకు వచ్చే చెత్త రిక్షాలలో చెత్త వ్యర్థాలను వేయాలని రోడ్లపై మరియు కాళీ ప్రదేశాలలో వేయవద్దని అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా తప్పదని శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, స్థానిక నాయకులు, మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రైతును రాజుగా చేయాలన్న గొప్ప సంకల్పం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిది

**చొప్పదండి, జూన్ 24(క్రైమ్ మిర్రర్):** పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుతున్న రైతు సంబరాలలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతును రాజుగా చేయాలన్న గొప్ప సంకల్పంతో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదన్నారు. వ్యవసాయం దండగ అన్న చోటనే వారికి బోనస్ అందిస్తూ భరోసా కల్పిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్,ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్, కడారి శంకర్,తొడేటి డేవిడ్,మావురపు రాములు,దుస కైలాషపతి,




మార్కెట్ డైరెక్టర్స్ ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్, పతిపాక నరేష్,జక్కుల అనిల్, చుప్పా శ్రీనివాస్, చిలుమూల స్వప్న,గర్శకుర్తి సునీత, గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్,మారం శ్రీనివాస్, పేరుక శ్రీనివాస్,హన్మంతు రెడ్డి,రెడ్డి సంఘం అధ్యక్షులు కొత్త దామోదర్ రెడ్డి,మారు తిరుపతి రెడ్డి,మచ్చ రమేష్,పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్,పాలురి ప్రసాద్,కొట్టే చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్,సంబోజీ సునీల్, చన్ పాషా,బండారి రాజేష్,చాంద్ పాషా, బోడిగె తిరుపతి,నూనె చందు,రాజన్నల తిరుపతి, నరుకుల్ల గంగరాజు,చీకట్ల గంగారాజు,జహంగీర్,ఎండీ రజాక్ నాయకులు కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు

# కేంద్రంలో పదకొండేళ్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన స్వర్ణయుగం..

## బీజేపీ మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** పదకొండేళ్ల బిజెపి పాలనలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్నాయని నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉన్నారని అందుకే నరేంద్రమోదీ గారి పదకొండేళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని బిజెపి మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ పేర్కొన్నారు గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రజలతో మాట్లాడుతూ 2047కల్లా వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే పదకొండేళ్లలో తెలంగాణాకు కేంద్రం నుండి పదకొండు లక్షల కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు అమృత్ పథకం కింద 3,856 కోట్లు ఎన్టీపీసీకి 10,997 కోట్లు విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్దతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 80 వేల కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా పదకొండు లక్షల కోట్ల నిధులు తెలంగాణాకు మంజూరు చేస్తే కేంద్రం నుండి నిధులేమి రావడం లేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పదే పదే వెళ్తున్నారని బిఆరెస్ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఇది ఫెడరల్ ప్రభుత్వం అని కేంద్రంతో సఖ్యతగా ఉండడం వల్లే గడిచిన ఏడాదిన్నర కాలంలో లక్ష యాభై వేల కోట్లు నిధులు తెలంగాణా అభివృద్ధికి తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న



నిధులు గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తెలంగాణా బడ్జెట్ లో డెబ్భై శాతానికి పైగా నిధులు ఒక్క హైదరాబాద్ మహానగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడ్డ ఆదిలాబాద్,ఆసిఫాబాద్ జిల్లాలకు నిధుల కేటాయింపు చేయకూడదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని కెసిఆర్ చేసిన అప్పులను దాచిపెట్టిండని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఒక భాధ్యతయుతమైన ఎంపీగా పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదనడం సిగ్గుచేటన్నారు.అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 74 విమానాశ్రాయాలు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు 152, కాంగ్రెస్ హయాంలో 7 ఎయిమ్స్ ఉంటే బిజెపి పదకొండేళ్లలో వాటిని 22 కు పెంచిందని కాంగ్రెస్ హయాంలో జాతీయ రహదారులు 91,287 ఉంటే వాటిని 1,78,603 కు పెంచిందని రైల్వే మార్గం 22,048 ఉంటే 55,198 కిలోమీటర్ల మేర నిర్మించిందని, విద్యుత్ సౌకర్యం దేశవ్యాప్తంగా 40% ఉంటే ఇప్పుడు 95%కి పెరిగిందని పదకొండవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానంలోకి వచ్చిందని దానిని 3వ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కట్ట మహేష్ సింహాచలం సత్యం ముసలి కొమురయ్య మండల ఉపాధ్యక్షులు. కట్ట క్రాంతి మండల ప్రధాన కార్యదర్శులు. లక్కాకుల వెంకటేష్ దూస ప్రశాంత్ ముత్యాల స్వామి మండల కార్యదర్శిలు. సిద్దుల రాజేష్ మండల కోశాధికారి. భీమ జలపతి పట్టణ అధ్యక్షులు. సంగం కళ్యాణ్ దళిత మోర్చా అధ్యక్షులు. గుంటుకుల జగదీష్ యువ మోర్చా అధ్యక్షులు మారం గణేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వనపర్తి రాజేందర్ మండల ఐటీసీలు కన్వీనర్ ఎదలాపురం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**సావిత్రమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఒకటో వార్డు మాజీ కాంగ్రెస్ వార్డ్ మెంబర్ సావిత్రమ్మ అనారోగ్యంతో మరణించారు వయసు 75 సంవత్సరాలు వారి పార్థివదేహానికి పూలమాలు వేసి నివాళ్ళు అర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, తెలుసూరి సైదులు, సాగర్ల నాగరాజు, ఈరటి అర్జున్,గురు యాదయ్య, శ్రీశైలం, మహిళ అంజయ్య పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రైతులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం రైతు పండగ కార్యక్రమాన్ని చిట్యాల మున్సిపల్ పరిధిలోని రైతు వేదికలో రైతు పండుగ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ గిరిబాబు మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటేశం మాజీ సింగిల్ విండో చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి రైతు నాయకులు రైతులు పాల్గొన్నారు

## సీఎం ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతుభరోసా పథకం ద్వారా 9 వేలకోట్లు 9రోజులలో రైతు ఖాతలలో డబ్బులు జమ చేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో రైతు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి,పసుల అశోక్ యాదవ్, పాల్వాయి నాగరాజు,రాచకొండ ఆయెద్య, మరాఠీ రామస్వామి, అనంతుల లింగయ్య, పాండవులు లింగన్న, లింగాల రామచంద్రయ్య, నకిరకంటి మధు, బంటు బద్రీ, బంటు క్రాంతి యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్, బొల్క సైదులు యాదవ్,ఉప్పుల మురళి యాదవ్, కోలా శివ తదిదతరులు పాల్గొన్నారు...



# నాణ్యత ప్రమాణాలలో ఎక్కడ రాజీపడొద్దు

**కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, జూన్ 24 (క్రైమ్ మిర్రర్) :** అభివృద్ధి నిర్మాణపుణంలో నాణ్యత ప్రమాణాలు విషయంలో ఎక్కడ రాజీ పడొద్దని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయినగర్ లోరూ. 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈస్ట్ సాయి నగర్ లోని రోడ్డు నెంబర్ 2 లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ



పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, విద్య సాగర్, కొండలరావు, అరవింద్ జగిర్దార్, సాయి, ఏ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతునేస్తం రైతు భరోసా సంబరాలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ చరిత్రలో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా జమ చేసి సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని దిర్శనపల్లి రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం, రైతు భరోసా సంబరాలలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగించారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ-సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వ్యవసాయం దండుగ కాదు పండుగ చేయాలన్న ఆలోచన మేరకు రికార్డు సమయం 9 రోజుల్లో పెట్టుబడి సాయంగా దాదాపు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. రైతు భరోసా విడుదలకు తొలిరోజున ఏవిధంగా రైతు వేదికల ద్వారా లక్షలాది రైతుల సమక్షంలో కార్యక్రమం జరిపినట్టుగానే చివరి చెల్లింపు సందర్భం రోజున కూడా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి భూరెడ్డి సంజీవరెడ్డి



యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ దిర్శనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పాండవులు లింగన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల రామచంద్రయ్య, మరాఠీ రామస్వామి, రాచకొండ ఆయెద్య,అనంతుల లింగయ్య,బంటు బద్రీ, బంటు క్రాంతి, నకిరకంటి మధు, గుర్రం మల్లారెడ్డి,భాదావత్ భద్రగిరి యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్, బొల్క సైదులు యాదవ్,కోల శివ, ఉప్పుల మురళి యాదవ్,గంట నరేష్, పిల్లలమర్రి అశోక్, గంటా రమేష్, బిక్షం, యాదయ్య,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసినందుకా రైతు సంబరాలు..?

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు గుర్తుకు వస్తున్నారని నాట్లు వేయకముందే రైతు భరోసా వేసి రైతుల ఓట్లు వేయించుకోవాలని చూస్తోందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.2023లో ఎన్నికల సమయంలో రైతులకిచ్చిన ఎకరాకు ఏడాదికి



15 వేలు, రైతు కూలీలకు 12 వేలు కౌలు రైతులకు 12 వేలు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా రైతులపై ప్రేమ ఉంటే ఇప్పుడు మూడు పంటలకు కలిపి రైతు భరోసా ఇచ్చి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన క్వింటాలుకు 500 బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పి బోనస్ ఇవ్వకుండా రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినందుకా రైతు సంబరాలు జరుపుకోవడం అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సంబరాలు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించడం సిగ్గుచేటని అన్నారు.

**దుండగుల చేతిలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులో చికిత్స పొందుతున్న తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కప్పల రాజేష్‌ను పరామర్శించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**ఎల్బీనగర్, జూన్ 24(క్రైమ్ మిర్రర్):** తుంగతుర్తి నియోజకవర్గం లో అక్రమ మట్టి దందాను ప్రశ్నిస్తున్న యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కప్పల రాజేష్ పై అడ్డ గూడూరు మండల కేంద్రంలో ఈనెల 21 శనివారం రాత్రి దుండగులు దాడి చేశారు... ఈ దాడిలో గాయపడ్డ కప్పల రాజేష్‌ను వనస్థలిపురంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. దాడి విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి కప్పల రాజేష్ ను పరామర్శించారు.... రాజేష్ తో పాటు నియోజకవర్గ నాయకులు దాడి జరిగిన తీరు ను రాజ్ గోపాల్ రెడ్డికి తెలియజేశారు.

# రైతు వేదిక లో రైతు భరోసా సంబరాలు

- 9000 కోట్ల నిధులు 70 లక్షల మంది రైతుల ఖాతాలో


**కోదాడ జూన్ 24 ( క్రైమ్ మిర్రర్ ):** మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో రైతు వేదిక లో రైతు భరోసా సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, కాపుగల్లు పిఏసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తొండపు సతీష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు భరోసాను గత తొమ్మిది రోజులు రైతులకు 9 వేల కోట్ల రూపాయల 70 లక్షల మంది రైతులకు రైతు భరోసాను క్రింద వారి ఖాతాలలో డబ్బులు జమ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ క్రింద రెండు కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని సన్న బియ్యం పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు పరిచి పేద ప్రజలు కడుపునిండా అన్నం పెట్టేందుకు ఈ పథకాన్ని అమలు చేసిన ఘనత రేవంత్ ప్రభుత్వాన్ని తెలిపారు కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో వేలకోట్ల రూపాయలు నిధులు తీసుకోవచ్చు కోదాడ మండలం తో నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు అనంతరం టెలికాన్ఫరెన్స్



ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని రైతులు వీక్షించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెడ్లకుంట మాజీ సర్పంచ్ సాదినేని లీల అప్పారావు, గనపవరం గ్రామ శాఖ అధ్యక్షులు జాబిశెట్టి నాగ ప్రసాద్, బండి చిన్న కోటయ్య, మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి, హిమబిందు, సుమన్ రెడ్డి, ఎర్రవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే లతీఫ్, వేమూరి మధు ,రావుల వెంకటేశ్వర్లు, రామలక్ష్మి పురం పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ లిక్కీ గురవమ్మ వెంకటయ్య ,పి కొండల్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామికి ఘన సన్మానం

**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నియమించబడిన కార్మిక, ఉపాధి, కర్మాగారముల గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ జాతీయ అధ్యక్షులు, రాజు వస్తాద్, వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, డా వైద్యనాథ్, ఆధ్వర్యంలో అన్ని ఉద్యోగ సంఘాల నాయకులతో, ప్రజా సంఘ నాయకులతో మంత్రిని ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, గజమాలతో సత్కరించి, బాలవేద పండితులతో మంత్రోచ్చారణ చేశారు. ఈ నేపథ్యంలో రాజు వస్తాద్ మాట్లాడుతూ, వివేక్ వెంకటస్వామి గొప్పతనాన్ని తెలియజేస్తూ, ఆయన ప్రజలందరికీ నిస్వార్థ సేవ చేయాలని కోరారు. డాక్టర్ వైద్యనాథ్ మాట్లాడుతూ, అనేక త్యాగాలు చేసిన మంత్రి గడ్డం వెంకట్ స్వామిని మంత్రిగా నియమించినందుకు, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపుతూ, కార్మిక, ఉద్యోగ సంఘ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని సంఘాల వారికి భవనాలు ఉన్నాయి కావున, పూర్వం ఉన్నటువంటి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ యొక్క భవన స్థలం, లోయర్ ట్యాంక్ బండ్ వద్ద 14 అంతస్తుల భవనాన్ని నిర్మించాలని కోరారు. మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి మాట్లాడుతూ, తనకు అప్పగించినటువంటి శాఖలను



రాజ్యాంగబద్ధంగా, ప్రజలందరికీ కులమత వర్గ భేదం లేకుండా, అందరికీ సమన్యాయంగా పని చేస్తానని, నా మీద అధిష్టానం పెట్టినటువంటి బాధ్యతలను ఎక్కడా లోటు లేకుండా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటేరియట్ ఉద్యోగ సంఘ నాయకులు శ్రీనివాసరావు, రమేష్, ప్రముఖ సంఘ సేవకులు జెబి.రాజు, దయానంద్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డా నిర్మల, ఆయుష్ అధికారుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, ఆసిఫాబాద్ వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకట్, చెన్నయ్య ఉద్యోగ నాయకులు, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయడానికి అప్పులు చేసిన సర్పంచులు ఆత్మహత్యలు చేసు కుంటున్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వంమే బాధ్యత వహించాలి...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) :** జిల్లా సర్పంచుల మాజీ ఫోరం అధ్యక్షుడు నేరెళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి చేసిన సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎలాంటి దయా లేకుండా సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించకుండా. సర్పంచ్ ల ను చాలా ఇబ్బంది పెడుతుంది. బీబీరాజుపల్లి మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య ది ఆత్మహత్య కాదు ఇది ప్రభుత్వ హత్య అని అన్నారు. సర్పంచుల బిల్లులు చెల్లించకపోతే ఇంకా చాలామంది సర్పంచుల అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సర్పంచ్ పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. గొల్లపల్లి మండల సర్పంచుల మాజీ పోరం అధ్యక్షుడు ఎరవేణి రమేష్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి



మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లు ల గురించి ముఖ్యమంత్రి తో మాట్లాడి మళ్లీ ఇలాంటి సర్పంచుల ఆత్మహత్యలు జరగకుండా. బిల్లు లు చెల్లించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు గొల్లపల్లి మండలం మాజీ సర్పంచ్ లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇరాన్ పై అమెరికా సామ్రాజ్య వాదం యుద్ధం ఆపాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

**కూకట్ పల్లి, జూన్ 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని దిలీకుష్ నగర్ లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా సామ్రాజ్య వాదం చేస్తున్న యుద్ధం కీ నిరసన గా ఈ రోజు నిరసన చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతు ఆయుధాల అమ్మకం కోసం అమెరికా సామ్రాజ్య వాదం చేస్తున్న వ్యాపారం కోసం దేశల మధ్య యుద్దాలు కోరుకోవడం అమెరికా యెక్క అహంకారం కీ నిదర్శనం అని అన్నారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అని యుద్దాల మధ్య శాంతి చర్చలు జరగాలి అని అన్నారు. ఇజ్రాయిల్ పాలస్థిన పై అహంకారపూరిత దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం పాలస్తినాలో పుట్టిన పసి పిల్లవాడు కూడా మాకు విద్రోహులు అనడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఇజ్రాయిల్ కి అమెరికా సామ్రాజ్యవాదం మద్దతు ఇవ్వడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యురాలు ఏ. విజయ, పర్వీన్, రెహానా, పద్మ, సువర్ణ, విరాజ్, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ విజయశాంతి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు



**కూకట్ పల్లి, జూన్ 24 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎమ్మెల్సీ విజయశాంతి జన్మదిన వేడుకలు మంగళవారం వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు కోటగడ్డ శ్రీనివాస్, పంతం వెంకటేశ్వర్లు ఎమ్మెల్సీ విజయశాంతిని వారి నివాసంలో కలిసి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో, మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# ఇర్ల వరమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు: లక్ష్మీనారాయణ రెడ్డి

**కోదాడ జూన్ 24 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇర్ల వరమ్మ 104 సంవత్సరాలు (శత వయోవృద్ధాలు) జీవించి మృతి చెందారని ఆమె మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మటి వరప్రసాద్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. సోమవారం వరమ్మ నివాస గృహములో అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ సందర్భంగా వరమ్మ నివాస గృహానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుడిబండ గ్రామములో వరమ్మకు రైస్ మిల్లు నిర్వహించేదని ఆ మిల్లుకు వచ్చిన రైతులందరికీ భోజనం పెట్టి సకల మర్యాదలతో వారికి తన నివాస గృహములో ఆశ్రయం కల్పించేదని తెలిపారు గ్రామములు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని, ఆమె గ్రామములో ప్రతి ఒక్కనికి తన కన్న బిడ్డల వలె చూసుకొని భోజనం పెట్టి వసతి కల్పించేది ఆమె సేవలను చుట్టుపక్కల గ్రామ ప్రజలు గుర్తించి మిల్లు వరమ్మ పిలిచే వాళ్ళని తెలిపారు ఈ కార్యక్రమములో అనంతగిరి మండలం పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కె రఫీ, పిఏసిఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి , శాంతినగర్ కాంగ్రెస్ నాయకులు గునుకుల గోపాల్ రెడ్డి .గ్రామమాజీ సర్పంచ్ యారగని రమణమ్మ లక్ష్మయ్య. ఒరుగంటి రామకృష్ణారెడ్డి కుక్కుడపు సైదులు. పులి రాజారావు పులి శ్రీను. కుమారులు నరసింహారెడ్డి జయసింహా రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





## ఆర్టికల్ 370 రద్దుకు పోరాడిన యోధుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ కార్పొరేషన్ బీజేపీ క్లస్టర్ 2 అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, తుమ్మల రమేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో జిల్లెలగూడ సాయి బాలాజీ కాలనీ లో జనసంఘ్ వ్యవస్థాపకులు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం కోసం, 370 ఆర్టికల్ ను రద్దు కోసం పోరాడిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ ను పురస్కరించుకుని అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి నేత మాజీ సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ కాశ్మీర్ రాష్ట్రంలో 370 ఆర్టికల్ తొలగించాలని బెంగాల్ నుండి కాశ్మీర్ వరకు ఐదువేల కిలోమీటర్లు పాద యాత్ర చేసి దేశం కోసం బలిదానం అయ్యారని అలాంటి నాయకులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ప్రధాని మోదీ నాయకత్వంలో 370 ఆర్టికల్ తొలగింపు స్వర్గీయ శ్యాంప్రసాద్ ముఖర్జీ కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి రాష్ట, జిల్లా మున్సిపల్ నేతలు సోమేశ్వర్, మడ్డి రాజశేఖర్ రెడ్డి, సుల ప్రభాకర్, గోపీనాథ్, కాశీనాథ్, గాజుల మధు, వేణుగోపాల్ రెడ్డి, అవుల సంతయ్య, సురేష్, వినయ్, తుమ్మల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ఉపయోగిస్తే కఠిన చర్యలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ప్లాస్టిక్ ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపిడివో విజయభాస్కర్ అన్నారు..మునుగోడు మండల కేంద్రములో ఇంచార్జీ ఎంపిడిఓ విజయభాస్కర్, ఎంపీఓ స్వరూపారాణి,కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి తో కలిసి కిరాణం షాపులు తనిఖీ చేపట్టారు.. ప్లాస్టిక్ ఉపయోగిస్తున్న షాప్ యజమానులపై జరిమానా విధించారు.. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ అమ్మిన యజమానులపై జరిమానా విధించి 13 వేల రూపాయలు వసూలు చేశారు... ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు..






## రైతు సంక్షేమ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- సంస్థాన్ లో ఘనంగా రైతు భరోసా సంబరాలు

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు జరుపబడును. రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం ద్వారా నిధులు విడుదల చేయడం తో రాష్ట్రవ్యాప్తంగా రైతు సంబరాలుభాగంగా ఈరోజు మండల కేంద్రంలో టపాకులను పేలుస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో పాల్గొనడం జరిగింది అనంతరం స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. రైతులకు పెట్టుబడి సాయం అందించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి గుత్తాఉమా ప్రేమ్చందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి నాయక్, మండల పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, వీరమల్ల వెంకటేశం గౌడ్, దోనూరు జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నర్సింహ, కుక్కల నరసింహ,రాచకొండ రమేష్ జరుపుల జగన్,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు,, రతు పల్లి యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ జంగయ్య, వద్య జగ్రాం, ముత్యాల గాలయ్య,బద్దుల సోమయ్య యాదవ్,కొర్ర రాములు, వంశీ ,కొర్ర నాను, రాజు, ఉదావత్ రాజు,శ్రీను జక్కల యాదయ్య,చెక్క నాగభూషణం,పెద్దగోనిగిరి గౌడ్, కత్తుల నరసింహ, సింగం కృష్ణ, కత్తుల మల్లయ్య, ఎండి గౌసుద్దీన్ ఖురేషి ,రసమల గాలయ్య చిలువేరు నరసింహ రసమల్ల,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



## సంత..చినుకు పడితే చింత..!

**వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల వారంతరా సంతలో ఈ ఘటన...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కూరగాయల సంతలో వర్షపు నీరు చేరితే, అది వ్యాపారులకు,వినియోగదారులకు ఇబ్బంది కలిగిస్తుంది.వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రతి మంగళవారం వారాంతపు కూరగాయల సంత జరుగుతుంది.ఈ సంతకు 30 గ్రామ ప్రజలు వస్తారు.సంతకు వచ్చే వారికి కనీస వసతులు లేవు. సంత తై బజార్ వేలంలో రూ.లక్షలు వస్తున్నా వసతులు కల్పించడం లేదని విమర్శలు వస్తున్నాయి. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చిన్నపాటి చినుకులు కురిసిన వర్షానికి రోడ్డుపై నీరు నిలిచింది. దీంతో కూరగాయల వ్యాపారులు వేరే మార్గం లేక రోడ్డుపైనే బురద, వర్షపు నీరు మధ్య కూరగాయలను అమ్మకాలు నిర్వహించారు. సంతకు ప్రత్యేక స్థలం కేటాయించి కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

## రైతు భరోసా విజయోత్సవ వేడుకలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రైతు నేస్తం కార్యక్రమములో బాగంగా రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమములో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడి సంతోషం వ్యక్తం చేశారు.మండలములోని పలు రైతు వేదికలో రైతులు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు..వ్యవసాయ అధికారి పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారి యాదగిరి, గ్రామస్థులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

